## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:48 | గురువారం , సెప్టెంబర్ 11 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

- గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం
- అనంత సభలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం.

పేజి 2లో ▶

## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్ భరోసా



నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజల సమాచారాన్ని అధికారులు లోకేశ్‌కు వివరించారు. పలువురు బాధితులతో మంత్రి వీడియోకాల్‌లో మాట్లాడారు. వారు అక్కడి పరిస్థితిని లోకేశ్‌కు వివరించారు. కాఠ్‌మాండూ నుంచి విశాఖకు ప్రత్యేక విమానం.. మంత్రి లోకేశ్ ఆదేశందఏపీ భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముకేశ్‌కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మితో మంత్రి సమీక్షించారు.

పేజి 2లో

# రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?..

## ఇక్కడ ఉన్నది సీబీఎన్: చంద్రబాబు



### ఆటో డ్రైవర్లకు దసరా కానుక అందిస్తాం

- సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు..




ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభలో సీఎం ప్రసంగించారు. "వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు.

పేజి 2లో ▶

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి



- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



మిగతాది 2లో

## మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు

భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క




2లో

## కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే..

### నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా:



2లో

### నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల కోసం సహాయ కేంద్రం

2లో

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: రాజాసింగ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భాజపా రాష్ట్ర నాయకత్వంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సారి విమర్శలు గుప్పించారు. "కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా.

దిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ భాజపా నేతనే. సెక్యులర్ వాదిని కాదు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా" అని రాజా సింగ్ తెలిపారు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల కోసం సహాయ కేంద్రం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నేపాల్‌లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో పలువురు తెలంగాణ వాసులు అక్కడ చిక్కుకున్నారు. వారికి సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దిల్లీలోని తెలంగాణ భవన్‌లో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ముగ్గురు అధికారుల బృందానికి బాధ్యతలు అప్పగించింది.

ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు నేపాల్‌లో తెలంగాణ పౌరులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కాఠ్‌మాండూలోని భారత రాయబార కార్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. తప్పుడు ప్రచారాన్ని పట్టించుకోవద్దని సూచించింది.

నేపాల్‌లో ఎవరైనా తెలంగాణ వాసులు చిక్కుకుంటే వారి కుటుంబ సభ్యులు దిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులను ఈ కింది నంబర్ల ద్వారా సంప్రదించవచ్చు. వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రెటరీ %ఐ% లైజన్ హెడ్ ం91 9871999044, జి.రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ ం91 9643723157, సీహెచ్ చక్రవర్తి, ప్రజా సంబంధాల అధికారి ం91 9949351270.

## మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు- తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.

## చెత్త సేకరణలో ఐవీఆర్ఎస్పై అవగాహన



కొండాపురం మండలం లోని తూర్పుయర్రబల్లి గ్రామంలో స్వచ్ఛభారత్-స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జె. మోహన్ రావు పాల్గొని చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చెత్త సేకరణచేసి చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఇవీఆర్ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపడుతున్న సర్వేలు వెంటనే పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సర్వేలు పూర్తయితేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలద్వారా లబ్దిదారులకు పథకాలు వర్తిస్తాయన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి సందర్శించి రికార్డులను పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో ఆదినారాయణరావు, డిప్యూటి ఎంపీడీవో బి.శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?..



మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా? అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?

.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారు.

పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ.

రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారు" అని చంద్రబాబు తెలిపారు.

ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుంది..

"తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుంది" అని చంద్రబాబు

## ఆటో డ్రైవర్లకు దసరా కానుక అందిస్తాం

మొదటిపేజీ తరువాయి

సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. దసరా కానుకగా పండుగ రోజు ఆటో డ్రైవర్లకు ఆటో మిత్ర పేరిట రూ.15వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

"సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రైక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

మొదటిపేజీ తరువాయి

కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమి స్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్ భరోసా

మొదటిపేజీ తరువాయి



ప్రాథమిక సమాచారం ప్రకారం సుమారు 240 మంది తెలుగు వారు నేపాల్‌లో చిక్కుకున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. గౌశాలలో 90 మంది, పశుపతి నగరంలో 55, బఫాల్‌లో 27, సిమిల్‌కోట్‌లో 12 మంది, ఇతర ప్రాంతాల్లో మరికొంతమంది ఉన్నట్లు వెల్లడించారు. కాఠ్‌మాండూ నుంచి విశాఖకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి వారిని రాష్ట్రానికి రప్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. బాధితులకు తక్షణ సాయం, తరలింపుపై అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి 2 గంటలకు బాధితుల క్షేమ సమాచారం తెలుసుకోవాలని స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఏపీ వాసులు రాష్ట్రానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విదేశాంగశాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని రాష్ట్ర అధికారులు మంత్రికి వివరించారు.

బాధితులతో వీడియో కాల్‌లో మాట్లాడిన మంత్రి

మరోవైపు నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి వీడియో కాల్‌లో మాట్లాడారు. మహిళలు సూర్యప్రభ, రోజారాణి అక్కడి పరిస్థితులను మంత్రికి వివరించారు. ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి చిక్కుకున్నామని సూర్యప్రభ తెలిపారు. హోటల్ గది నుంచి బయటకు రావొద్దని.. ప్రతి 2 గంటలకు ఓసారి అధికారులు సంప్రదింపులు చేస్తారని లోకేశ్ సూచించారు. మంగళగిరికి చెందిన మాచర్ల హేమసుందర్‌రావు, దామర్ల నాగలక్ష్మితో మంత్రి మాట్లాడారు. మంగళవారం తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని బాధితులు తెలిపారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హోటల్‌లో తమతో పాటు 40 మంది తెలుగువారు ఉన్నట్లు మంగళగిరి వాసులు లోకేశ్‌కు వివరించారు. కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్టుకు కిలోమీటరు దూరంలో తమ హోటల్ ఉందన్నారు. ఆందోళన చెందవద్దని.. క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంగళగిరివాసులతో రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు టచ్‌లో ఉంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొస్తామని బాధితులకు లోకేశ్ భరోసా ఇచ్చారు.

మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దు

ఏపీ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్‌లైన్

నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసుల కోసం దిల్లీలోని ఏపీ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్రానికి చెందిన వారు ఏదైనా అత్యవసర సహాయం కోసం ం91 9818395787, APNRTS 24/7 హెల్ప్ లైన్ నంబర్లు 0863 2340678, వాట్సప్: ం91 8500027678, ఈ-మెయిల్: helpline@apnrts.com, info@apnrts.com ద్వారా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. మరోవైపు కాఠ్‌మాండూలోని భారత రాయబార కార్యాలయంలోనూ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. ం977-980 860 2881 /ం977-981 032 6134 నంబర్లకు సాధారణ కాల్స్‌తో పాటు వాట్సప్‌లోనూ

# డాక్టర్ రాములు నాయక్ పేద ప్రజలకు చేసిన సేవ చిరస్మనీయం

- అర్ధ రాత్రి సమయాల్లో కూడా మీకు నేనున్నాను అంటూ వైద్య సేవలు అందించడంలో మీ కృషి అద్భుతం





**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10 నల్గొండ జిల్లా.దేవరకొండ**

డాక్టర్ రాములు నాయక్ పేద ప్రజలకు చేసిన సేవ చిరస్మనీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో సాయిశివ గార్డెన్ లో జరిగిన రాములు నాయక్ సంతాప సభలో ఆయన పాల్గొని నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.డాక్టర్ ఎన్ రాములు నాయక్ మృతి దేవరకొండ నియోజకవర్గ ప్రజానీకానికి తీరనిలోటు అని అన్నారు.డాక్టర్ రాములు నాయక్ పేద ప్రజలకు చేసిన సేవ చిరస్మనీయం అని ఆయన కొనియాడారు.పవిత్రమైన వైద్య వృత్తినే దైవంగా భావించే మహోన్నత వ్యక్తి డాక్టర్ రాములు నాయక్ అని అన్నారు.అందరితో స్నేహంగా ఉండి, సమాజంలో గౌరవమైన స్థానాన్ని సంపాదించుకున్న మహోన్నతమైన వారు డాక్టర్ రాములు నాయక్ అని ఆయన తెలిపారు.వైద్యులు దేవుళ్ళతో సమానం అన్న పదానికి అర్థంలాంటి వారు డాక్టర్ రాములు నాయక్ అని అన్నారు.దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్ గా సుధీర్ఘ సేవలు అందించి పేద ప్రజల జీవితంలో ఆపద్బాంధవుడుగా నిలిచిన వ్యక్తి డాక్టర్ రాములు నాయక్ అని ఆయన అన్నారు.డాక్టర్ గా మీ ప్రస్తానం మొదలుకొని ఆసుపత్రిలో సూపరిండెంట్ గా సేవలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.అర్ధ రాత్రి సమయాల్లో కూడా మీకు నేనున్నాను అంటూ వైద్య సేవలు అందించడంలో మీ కృషి అద్భుతం అని ఆయన కొనియాడారు.పవిత్రమైన వైద్య వృత్తినే దైవంగా భావించే మహోన్నత వ్యక్తి,అందరితో స్నేహంగా ఉండి,సమాజంలో గౌరవమైన స్థానాన్ని సంపాదించుకున్న డాక్టర్ ఎన్ రాములు నాయక్.అని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**

మెట్ పల్లి పట్టణంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ లో గల చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఘన నివాళులు అర్పించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ గారు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా. యూత్ నాయకులు కోర రాజకుమార్ కోట మహేష్ రాకేష్ తదిరులను పాల్గొన్నారు

## జిల్లా గ్రంథాలయంలో అధికారులతో సర్వసభ్య సమావేశం...

- జిల్లా గ్రంథాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం....



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి జిల్లా పంచాయతీ సిబ్బంది జిల్లా విద్యాశాఖ సిబ్బంది జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ ఎం సుధీర్ మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖ వారు కేటాయించిన 2025-26 బడ్జెట్ ఆమోదించుట, శాఖ గ్రంథాలయం రామన్నపేట్, ఆలేరు భవనం మరమ్మత్తులు, శాఖా గ్రంథాలయం వలిగొండ నూతన భవన నిర్మాణం, గ్రంథాలయాలు డిజిటలైజేషన్ చేయించుట, జిల్లాలోని వివిధ గ్రంథాలయాలకు పెయింటింగ్ వేయించుట, జిల్లా కేంద్ర గ్రంథాలయం,జిల్లాలోని శాఖా గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించుట వంటి అంశాలకు ఆమోదం తెలిపినారు...

# సిపిఎం మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయండి

- సిపిఎం పిలుపు



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.10) జనసముద్రం న్యూస్**

భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు.బుధవారం రోజున భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయాలని కోరుతూ గ్రామంలోని పార్టీ సభ్యులతో కలిసి " కరపత్రం " ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ,అంజయ్య పాల్గొని మాట్లాడుతూ భువనగిరి మండల వ్యాప్తంగా ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పార్టీ సభ్యులకు అవగాహన కల్పించడానికి క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రధానంగా మండలంలోని పలు గ్రామాలలో పేరుకపోయినా సాగునీరు,లింకు రోడ్లు,మురికి కాలువలతో పాటు,బస్వాపురం ప్రాజెక్టు పూర్తికి 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని,సాగునీటి కాలువలు పూర్తి చేయాలని,మూసీ జల కాలుష్యం అరికట్టి గోదావరి జలాలు అందించాలని,చిన్నేరు వాగు పైన,నాగిరెడ్డిపల్లి జాతీయ రహదారి పైన,ఇంకా వివిధ గ్రామాల్లో ఉన్న కాలువలపైన బ్రిడ్జిల నిర్మాణం చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి ఈ క్లాసులలో చర్చించి కర్తవ్యాలను రూపొందిస్తామని వారు తెలిపారు.ఈ క్లాసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ బోధిస్తారని ఈ క్లాసులలో పార్టీ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ,అంజయ్య లు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి డా.బొల్లెపల్లి కుమార్,పార్టీ మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేష్,కడారి కృష్ణ, గ్రామ నాయకులు తోటకూరి మల్లేష్, బోల్లెపల్లి స్వామి, గంగదారి వెంకటేష్, గంగనబోయిన బాల్ నర్సింహ, చేకూరి రాజు,నానాపురం నాగయ్య, కడారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత తనిఖీలు

- ఆర్డీవో ఎన్ శ్రీనివాస్



**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**

మెట్పల్లి పట్టణంలోని 11వ వార్డు 12వ వార్డులో ఉన్నటువంటి 1,మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల 2, తెలంగాణ మైనార్టీ సోషల్ వెల్ఫేర్ స్కూల్ అండ్ కాలేజ్ బాయ్స్ 3,మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అండ్ కాలేజ్ బాయ్స్ బీర్పూర్ మూడింటిని ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సంయుక్తంగా కలిసి ఫుడ్ మెనూ, క్లాస్ రూమ్స్, బాత్రూమ్స్,కిచెన్ రూమ్స్, స్టోర్ రూమ్స్,వాటర్ ఫెసిలిటీ, పరిశీలించి ప్రిన్సిపాల్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, ఎండి జుబేర్, సంతోషి, ముజీబ్ అధికారులు పాల్గొన్నారు

# దేశ 15వ ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నికైన సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించిన భారత్ సురక్ష సమితి నాయకులు



**జగిత్యాల సెప్టెంబర్ 10 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల తహశీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ (ఎన్డీఏ) తరపున పోటీ చేసిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఎన్నికైన సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ ఇండియా కూటమి పక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్రెడ్డిపై ఘన విజయం సాధించారు.రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించగా జస్టిస్ సుదర్శన్రెడ్డి 300 ఓట్లు పొందారు.ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్కు అభినందనలు. ప్రజాజీవితంలో దశబ్దాల గొప్ప అనుభవం,దేశ పురోగతికి గణనీయంగా దోహదపతుంది. విజయవంతమైన, ప్రభావవంతమైన పదవీకాలం కోసం మీకు మా భారత్ సురక్ష సమితి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కషినాధం ,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,చిట్ల గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి ,గంద్ర ప్రసాద్ రావు ,మ్యన మహేష్ ,వేముల పోచమల్లు ,నరెందుల శ్రీనివాస్,వేముల దేవరజం ,ఎడమల వెంకట్ రెడ్డి ,అనపురం శ్రీధర్ ,గదసు భూమన్న ,బండారి మల్లికార్జున్ ,వీరన్న ,కొత్తకొండ బలాన్న , విటల్ ,సిరిపురం గంగారం పరకుశం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మూల వాగు మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం



**జన సముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా**

వేములవాడ మూల వాగు మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు కొనసాగుతున్న బ్రిడ్జి వద్ద భూమి చదును చేసే ప్రక్రియ హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు వేములవాడ పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్ద గల మూలవాగుపై మూడో బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా మొదటగా పిల్లర్ల వద్ద జెసిబి లతో భూమిని చదును చేసే ప్రక్రియ కొనసాగుతుంది రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ట్యాంక్ బండపై చాకలి ఐలమ్మ విగ్రహం ప్రతిష్టించాలి

## పట్టణ ల్యాండ్రింగ్ వర్కర్స్ యూనియన్



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి కుమార్**

భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తి అని వక్తలు కొనియాడారు పట్టణ ల్యాండ్రీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఇందిరాల నరసయ్య అధ్యక్షతన జరిగిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం స్థానిక పాత బస్టాండు సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ల్యాండ్రీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంద్రాల నరసయ్య మాట్లాడుతూ భూస్వాములు ఆగడాలకు ఎదురొడ్డి నిలిచిన గొప్ప మహిళ చాకలి ఐలమ్మ అని ఆమె పోరాట స్ఫూర్తి అని నేటితరం మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని కోరినారు గత ప్రభుత్వం 10 సంవత్సరాల అధికారంలో ఉన్న ఏనాడూ ఆమె స్ఫూర్తిని కొనహాలు కొనసాగించడం లేదని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని జీవో ఏర్పడడం కోటి లోని మహిళ యూనివర్సిటీలను చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చారిత్రాత్మక అంతమని హిందువుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి స్థానిక మంత్రివర్యులు ఉత్తమ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు అదే విధంగా ట్యాంక్ బండపై సాగలేలమ్మ విగ్రహం పెట్టాలని అది సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమకుమార్ రెడ్డి సహచరం మంత్రుల వల్లనే సాధ్యమని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు ఇందిరాల నరసయ్య వడ్లానపు శ్రీనివాస్ అలవాల ఉపేందర్ ఇందిరాల రాంబాబు అలవాల అంజి రావులపాటి శ్రీనివాస్ ఇందిరాల పిచ్చయ్య దుగ్గి నరసింహారావు చిలక రాజు సైదులు చిక్కుళ్ళ తిరుపయ్య చెరుకు రామారావు ఇందిరాల నరేష్ దుగ్గి బ్రహ్మం దుగ్గి సాయిబాబా వేపాకుల కోటయ్య ఇందిరాల రాము పూసపాటి నరసింహారావు అలవాల శివ అల్వాల మంగయ్య వేపాకుల రామకృష్ణ చిక్కుల లింగయ్య వడ్లానపుగురు ప్రసాద్ రేపాకుల గురుమూర్తి సంఘ సభ్యులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీక్ష సమావేశం....

- మార్కెట్ యార్డ్ లో మొక్కలు
- రైతుల పలు రకాల సమస్యల గురించి తెలుసుకొని త్వరగా పరిష్కరిస్త.





- భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం, ...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కనకుంట్ల రేఖ బాబురావు ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశం లో ముఖ్య అతిదులగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఈ సమావేశం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ గారి తో పాటు సభ్యులు అందరు పాల్గొని రైతు ల పలు రకాల సమస్య లను చర్చించి, సానుకూలంగా తీర్మానం చేయడం జరిగింది మార్కెట్లో మొక్కల నాటారు పచ్చదన పశుభ్రత చెట్లు మనకు ఆక్సిజన్ ఎంతో మేలు చేస్తుంది చెట్లు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మార్కెట్ కమిటీ పని తీరు ను బాగుంది అని, మార్కెట్ చైర్మన్ గారిని, కమిటీ సబ్యులందరికి అభినందనలు తెలిపారు.ఈ సంవేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రజిత ,తాడురీ నర్సింహా,చిన్నం శ్రీను,శేఖర్,శ్రీను నాయక్,లాలయ్య,అంజి రెడ్డి,దానేయ్య ,శ్యామ్,దేవ్ సింగ్ రంగా కిష్టయ్య,ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మకు విప్లవ జోహార్లు

- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.10) జనసముద్రం న్యూస్ భువనగిరి:-




తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి తీరం దాసు గోపి హాల్ లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ చమట మాది,చేను మాది,పంట మాది,మా బతుకులపై మీ పెత్తనం ఏంది? అని దోపిడి దొరలకు ఎదురు తిరిగి వీరవనితగా నిలిచిన మన ఐలమ్మ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,ధరలకు,దేశ్ముకులకు వ్యతిరేకంగా పోరాడింది.ఐలమ్మది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం చాకలి వృత్తి వారికి ఆధారం. విసునూరు దేశ్ముఖ్,రజాకారుల అరాచకాలపై ఎర్రజెండా పట్టి ఎదురు తిరిగింది.చుట్టుపక్కల ప్రజలను చైతన్య పరిచి నైజాం అరాచకాలను తిప్పి కొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ,వారి స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు.ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను ఏకం చేసి పోరాటం చేయడమే వీరనారి ఐలమ్మకు ఘన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,ఐద్వా నాయకురాలు కొత్త లలిత,బూడిద రాజల్ల,గంధమల్ల రేణుక,శ్రావణి,భార్గవి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో సాండ్ బజార్ ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 10 జన సముద్రం జిల్లా ప్రతినిధి





జగిత్యాల పట్టణంలోని వాణినగర్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం రోజున సాండ్ బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు తక్కువ ధరలో, సులభంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ప్రకారం సాండ్ బజార్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో దళారీ వ్యవస్థ, ఇసుక దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని అన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద రూ.800 చెల్లిస్తే ఇసుక ఇంటికే చేరేలా సదుపాయం కల్పించామని తెలిపారు. అలాగే లారీలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉన్న లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉదాహరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, టిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్,అదనపు కలెక్టర్ బి.ఎస్. లత,ఆర్డీవో మధుసూదన్,ప్రాజెక్ట్ అధికారి వినయ్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెగువకు మారుపేరు చిట్యాల ఐలమ్మ

# మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10



తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. జిల్లెల్ల గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎముక రవి ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకలకు సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పి. పాండు గౌడ్, సెక్రెటరీ తిరుపతి గౌడ్ , మాజీ వార్డ్ మెంబర్ కె.రవి గౌడ్, జి.పాండురంగారెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి విముక్తి కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన యోధురాలు అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ఆమె దిక్సూచి అని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముక్కవోని ధైర్యంతో నడిపించి ,బడుగు బలహీన వర్గాలలో ఐక్యతను, చైతన్యాన్ని నింపిన మహనీయురాలన్నారు. జమీందార్, దేశ్ముఖ్ పెట్టుబడుదారులను తరిమికొట్టి దున్నేవాడిదే భూమి అని గొంతెత్తి చాటిందన్నారు. ఆమె ఆశయ సాధన, లక్ష్యం

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడమే

# చాకలి ఐలమ్మకు నిజమైన నివాళి

- ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు,మోరిగాడి రమేష్ సిపిఎం నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.10) జనసముద్రం న్యూస్



భువనగిరి పట్టణంలోని రైల్వే గేటు వద్ద బుధవారం రోజున చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్,సిపిఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ లు మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారసులు కమ్యూనిస్టులే అని ఆర్ఎస్ఎస్-బిజెపి హిందూ ముస్లిం కొట్లాటగా వక్రీకరించి చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.చరిత్రకు వక్రభాష్యాలు చెప్పడం అబద్ధాలను ప్రచారం చేయడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు.చిట్యాల ఐలమ్మ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని ఆమె నిజాం రాజు పరిపాలనలో విసునూరు దేశ్ముఖ రామచంద్ర రెడ్డి హిందూ భూస్వానికి వ్యతిరేకంగా తన భూమి రక్షణ కోసం సమరశీలంగా పోరాడారని కొనియాడారు.కొండలరావు దగ్గర భూమి కౌలుకు తీసుకొని భూమి సాగు చేసుకుంటున్నా ఐలమ్మ భూమిపై విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి భూస్వామికి కన్ను పడింది.దేశముకు రామచంద్ర రెడ్డి గూండాలను పంపి ఆమె పొలంలో పంటను కోసుకుపోవడానికి ప్రయత్నించగా కమ్యూనిస్టు నాయకుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో తిరుగుబాటు చేసి గుండాలను తరిమికొట్టి,ఐలమ్మ పంటను కోసి ఐలమ్మ ఇంట్లో వేశారు.ఐలమ్మ ఇంటి పైకి వచ్చిన గుండాలను కమ్యూనిస్టులు వారిపై దాడి చేసి తరిమి కొట్టారు.భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆయన సహచరులను పోలీసులు అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసి నోట్లో మూత్రం పోయడం జరిగింది.అనేక రకాల చిత్రహింసలకు గురిచేసిన పోరాటం ఆగలేదు.ఐలమ్మ భర్తను,కుమారులను జైలుకు పంపిన ఆమె పోరాటం ఉధృతంగా సాగించింది తప్ప,వెనక్కి పోలేదు.ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం హిందూ- ముస్లింల పోరాటం కాదు.ముస్లిం బందగి నీ ఆ కాలంలో పోరాటం చేస్తున్న అతన్ని చంపారు.సోయాబుల్లాఖాను రచయిత పైన దాడి చేసి అతన్ని చంపారు. హిందువులు - ముస్లింలు అనే తేడా లేకుండా భూస్వామ్య గుండాలు,రాజు ప్రైవేటు సైన్యం రజాకార్లు నాలుగువేల మందిని హత్య గావించారు.23 రకాల పన్నులు వేసి చిత్రహింసలకు గురి చేసేవారు.స్త్రీలను మానభంగాలు చేసేవారు.అనేక రకాల దోపిడీ కి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా నీ బాంచన్,నీ కాల్మొక్త అనేవాళ్ళు తుపాకులు పట్టి ముస్లిం నిజాం రాజు,రజాకార్లను హిందూ భూస్వాములు,దొరలను ఓడించారు.3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించారు.భూస్వాములను తరిమికొట్టి 10 లక్షల ఎకరాల భూముల్ని పేదలకు పంచిన ఘనత తెలంగాణ సాయుధ పోరాటానికి దక్కిందని అన్నారు.మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే చాకలి ఐలమ్మకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు ఘనగాని మల్లేష్,వడ్డేమాన్ బాలరాజు,చెన్న రాజేష్,కాసుల నరేష్,వడ్డేమాన్ విప్లవ్,మోరీగాడి లక్ష్మణ్,ఎండి మతిన్,ఎండి ఖలీల్,మోరిగాడి అశోక్,కందుల నాగరాజు,బర్ల సిద్ధులు,ఘనగాని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేపు తాండూరులో గురువందన కార్యక్రమం

- హాజరుకానున్న రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు
- ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చిన తపస్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 11)



రేపు తాండూరులో గురువందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తపస్ తాండూరు నియోజకవర్గం కన్వీనర్ శ్రీశైలం,రాష్ట్ర బాధ్యులు లక్ష్మీ కాంతారావు, ఆనందం, మీడియా కన్వీనర్ గాజుల బస్వరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం 6 గంటలకు తులసి గార్డెన్‌లో గురువందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా జిల్లా,మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పెద్దేముల్, తాండూరు,బషీరాబాద్, యాలాల,మండలాలకు చెందిన ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు,ప్రముఖ విశ్లేషకులు రాకా సుధాకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.కావున ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి గురువందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలు సాధిద్దాం ఎమ్మెల్యే కుంభం

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





భువనగిరి పట్టణం లోని స్థానిక జిల్లా ఆసుపత్రి లో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుర్గుల రఘు బాబు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని జిల్లా ఆస్పటల్ పేషెంట్లకు బీదవారికి పండ్లు మరియు బ్రేడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వీర నారి చాకలి ఐలమ్మ ఆశయాలు సాధన కు యువత కృషి చెయ్యాలి అని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమం లొ గ్రంధాలయం సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు పొత్నాక్ ప్రమోద్ కుమార్ తాంగ్గెళ్లపల్లి రవి కుమార్ బర్రె జహంగీర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పిట్టల బాలారాజు బెండ లల్రాజ్ కూర వెంకటేష్ మంగ ప్రవీణ్ కైరంకొండ వెంకటేష్ వాడిచార్ల కృష్ణ యాదవ్ పడిగేలా ప్రదీప్ చిక్కుల వెంకటేష్ బెండ శ్రీకాంత్ గుర్రాల శ్రీను బిస్కోంట్ల సత్యనారాయణ మాసూద్ డాకొరి ప్రకాష్ సాయి తదితరులు పాల్గున్నారు.

# దేవరకొండ.ఐబి.వెనకాల ఉన్న పోస్ట్ ఆఫీస్ ఎత్తివేసే కార్యక్రమం మానుకోవాలి :ఎమ్మార్పీఎస్ నాయకులు. పొట్ట ప్రభు. కంబాలపల్లి వెంకటయ్య

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10. నల్గొండ జిల్లా.దేవరకొండ



దేవరకొండలో.ఐబి.వెనకాల గత 15 సంవత్సరాల నుంచి ఉన్న పోస్ట్ ఆఫీస్ ను ఎత్తివేసే కార్యక్రమం మానుకోవాలని ఇందులో పెన్షన్ దారులు 20 వేలకు పైబడి ఉన్నారని. ఇందులో. ఎస్ బీ. లు. పి ఎల్ ఐ.ఆర్ డి. లు. సుకన్య లో గల అకౌంట్స్. ఇక్కడ వేలకు పైబడి ఉన్నాయని. ఈ పోస్ట్ ఆఫీస్ ఎత్తివేస్తే ప్రజలు చాలా ఇబ్బంది పడతారని. ఈ పోస్ట్ ఆఫీస్ ఎత్తివేసే కార్యక్రమాన్ని అధికారులు తక్షణమే ఆపివేయాలని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని పోస్ట్ ఆఫీస్. ఎస్ పి ఎం.కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు. పొట్ట ప్రభు. కంబాలపల్లి వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

- మద్దతు తెలియజేసిన పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.10) జనసముద్రం న్యూస్



ఘట్కేసర్ మున్సిపాలిటీలో రెవెన్యూ కార్యాలయం ముందు ఘట్కేసర్ లోని రైతు సహకార బ్యాంక్ లో 1190 మంది సభ్యత్వం కలిగి ఉన్న రైతులకు సుమారుగా 8 కోట్ల 11 లక్షల రూపాయల రైతు రుణమాఫీ ఇప్పటివరకు ఏ ఒక్కరికి కాలేదని,రైతులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి మద్దతుగా పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్,బిఆర్ఎస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి,భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొని మద్దతు తెలియజేశారు.ఇప్పటికైనా ప్రభుత్వాన్ని కనువిప్పు అయి వెంటనే రైతులకు రుణమాఫీ చేయాలని రైతులు ఆందోళన చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రైతు రుణమాఫీ సాధన సమితి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్.ఎన్ రాములు నాయక్ సంతాప సభలో పాల్గొన్న.దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10 నల్గొండ జిల్లా.దేవరకొండ





దేవరకొండ.పట్టణానికి చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్.ఎన్. రాములు నాయక్ గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు వారి సంతాప సభ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని.సాయి శివ గార్డెన్ లో డాక్టర్ రాములు నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారు దేవరకొండ ప్రాంతాన్ని చేసిన సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే.నేనావత్ బాలు నాయక్

# నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని, బిజెపి చేపట్టి “సేవాపక్షం” కార్యాచరణ కు విజయవంతం చేయండి..

- జిల్లా బిజెపి నాయకుల సమీక్ష సమావేశం...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తారీకు వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న “సేవాపక్షం” కార్యక్రమంలో భాగంగా నేడు యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ పడమటి జంగన్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథి బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ ఊట్కూరి అశోక్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరం, ఆత్మనిర్భర్ భారత్, పేదలకు, వికలాంగులకు సహకరించడం వంటి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి “సేవాపక్షం”





విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణను గురించి సమావేశంలో వివరించడం జరిగింది. సేవాపక్షం జిల్లా కో కన్వీనర్ మాధురి చంద్ర, జంగారెడ్డి, కత్తుల శంకర్, భూక్య నరేష్ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,గూడూరు నరోత్తం రెడ్డి,పనాల చంద్ర శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, కాదురీ అచ్చయ్య, కార్యదర్శి కమిటికారి కృష్ణ, తడిసిన మల్లారెడ్డి, జిల్లా కోశాధికారి సోమనర్సయ్య, కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మా రావు, మోర్చా అధ్యక్షులు డి ఎల్ ఎన్ గౌడ్, పక్కిర్ రాజేందర్ రెడ్డి, పట్నం కపిల్, వివిధ మండల పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సురేష్ రెడ్డి, కాశినాథ్, శ్రీధర్ రెడ్డి, సాధానందం గౌడ్, పూజారి కుమార్ స్వామి, బొల్లు సుదర్శన్,వినోద్, జిల్లా కౌన్సిల మెంబర్స్ చంద్రమౌళి యాదవ్, బైరని, ఇంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి మల్లేశం, బంధారపు లింగుస్వామి, విజయభాస్కర్ రెడ్డి, .అబ్బయ్య, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మహమూద్ , నాయకులు పాల్గొనడం జరిగింది

# అత్యాచారం హత్య కేసులో నేరస్థునికి 20 ఏళ్ల జైలు శిక్ష

- 1,50,000 రూపాయల జరిమానా
- సిద్ధిపేట సి పి డాక్టర్ బి అనురాధ వెల్లడి

జన సముద్రం న్యూస్, కోహెడ, సెప్టెంబర్ 10:(కోహెడ ప్రసాదరావు)

అత్యాచారం,హత్య కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తోపాటు ఒక లక్ష యాభై వేల రూపాయల జరిమానా విధించిన సంఘటన ఇది. సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల క్రితం జరిగిన ఒక కేసులో నిందితునికి ఆలస్యంగానైనా కఠిన శిక్షలు పడడంతో భాదిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేరం చేసిన నేరస్తులకు శిక్షలు పడ్డప్పుడే బాధితులకు సరైన న్యాయం జరిగినట్లుగా పలువురు హర్షం కనపరుస్తున్నారు. నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ స్పష్టం చేశారు. బుధవారం ఈ మేరకు ఆమె కేసుకు సంబంధించిన వివరాలను, తీర్పుకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. చిగురుమామిడి మండలం నవాబుపేటకు చెందిన 45 ఏళ్ల పింగళి నరేందర్ రెడ్డి అనే వ్యక్తి ఈ కేసులో నిందితుడిగా తేలడంతో అతనికి 20 సంవత్సరముల జైలు శిక్ష తోపాటు 150000 రూపాయల జరిమానా విధించినట్లు ఆమె వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పరివేద గ్రామపంచాయతీ పరిధిలోని నకిరేకమ్మల గ్రామానికి చెందిన గట్టు గీత ( 21) పై 2012 డిసెంబర్ 18వ తేదీన అత్యాచారం జరిపి హతమార్చిన కేసులో సదరునిందుడికి శిక్ష పడినట్టు వెల్లడించారు. మృతురాలి తండ్రి గట్టు కృష్ణస్వామికోహెడ పోలీస్ స్టేషన్ లో ఈ మేరకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ కొనసాగించారు. తేదీ: 17-12-2012 నాడు ఉదయం నాలుగు గంటలకు ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి రానందున చుట్టుప్రక్కల ప్రదేశాలలోనూ,బంధువుల దగ్గర వెతికిన ఎలాంటి జాడ కనబడక పోవడంతో, తేదీ: 18-12-2012 నాడు పరివేద గ్రామ శివారులోని వెల్దండ సాయిలు పత్తి చేనులో చనిపోయి ఉన్నదని తెలియగా ఫిర్యాది వెళ్లి చూడగా గీత వేసుకున్న పాయింట్ తొ ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసి చంపినాడని ఫిర్యాది దరఖాస్తు ఇవ్వగా అప్పటి హుస్నాబాద్ సీఐ తిరుమలేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి అన్ని కోణాలల్లో విచారణ చేసి పై నిందితున్ని పట్టుకొని విచారించగా అత్యాచారం చేసి హత్య చేసినానని నేరం ఒప్పుకున్నాడని, దీంతో నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. హుస్నాబాద్ సీఐ సదన్ కుమార్,తదుపరి పరిశోధన లో టెక్నికల్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కేసు పరిశోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అప్పటినుండి నేటి వరకు వరకు సిద్దిపేట మొదటిఅడిషనల్ డిస్టిక్, సెషన్స్ కోర్టులో కేసు విచారణ జరిగింది. ఈరోజు మొదటి అడిషనల్ డిస్టిక్, సెషన్స్ జడ్జి వై. జయప్రసాద్ ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన నందున పై నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, మరియు 1,50,000/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు హుస్నాబాద్ ఏసీపి సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టులో సాక్ష్యం ఎలా చెప్పాలో సాక్షులను మోటివేట్ చేశారని వివరించారు. ఈ కేసులో నేరస్థునికి జైలు శిక్ష




పడడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యస్. ఆత్మ రాములు, తన వాదనలు వినిపించారు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టు కానిస్టేబుల్, శివ ప్రసాద్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, కీలక పాత్ర వహించారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కేసు ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో వీరికి నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు. హత్య కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తోపాటు ఒక లక్ష యాభై వేల రూపాయల జరిమానా విధించిన సంఘటన ఇది. సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల క్రితం జరిగిన ఒక కేసులో నిందితునికి ఆలస్యంగానైనా కఠిన శిక్షలు పడడంతో భాదిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేరం చేసిన నేరస్తులకు శిక్షలు పడ్డప్పుడే బాధితులకు సరైన న్యాయం జరిగినట్లుగా పలువురు వర్షం కనపరుస్తున్నారు. నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ స్పష్టం చేశారు. బుధవారం ఈ మేరకు ఆమె కేసుకు సంబంధించిన వివరాలను, తీర్పుకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. చిగురుమామిడి మండలం నవాబుపేటకు చెందిన 45 ఏళ్ల పింగళి నరేందర్ రెడ్డి అనే వ్యక్తి ఈ కేసులో నిందితుడిగా తేలడంతో అతనికి 20 సంవత్సరముల జైలు శిక్ష తోపాటు 150000 రూపాయల జరిమానా విధించినట్లు ఆమె వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పరివేద గ్రామపంచాయతీ పరిధిలోని నకిరేకమ్మల గ్రామానికి చెందిన గట్టు గీత ( 21) పై 2012 డిసెంబర్ 18వ తేదీన అత్యాచారం జరిపి హతమార్చిన కేసులో సదరునిందుడికి శిక్ష పడినట్టు వెల్లడించారు. మృతురాలి తండ్రి గట్టు కృష్ణస్వామికోహెడ పోలీస్ స్టేషన్ లో ఈ మేరకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ కొనసాగించారు. తేదీ: 17-12-2012 నాడు ఉదయం నాలుగు గంటలకు ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి రానందున చుట్టుప్రక్కల ప్రదేశాలలోనూ,బంధువుల దగ్గర వెతికిన ఎలాంటి జాడ కనబడక పోవడంతో, తేదీ: 18-12-2012 నాడు పరివేద గ్రామ శివారులోని వెల్దండ సాయిలు పత్తి చేనులో చనిపోయి ఉన్నదని తెలియగా ఫిర్యాది వెళ్లి చూడగా గీత వేసుకున్న పాయింట్ తొ ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసి చంపినాడని ఫిర్యాది దరఖాస్తు ఇవ్వగా అప్పటి హుస్నాబాద్ సీఐ తిరుమలేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి అన్ని కోణాలల్లో విచారణ చేసి పై నిందితున్ని పట్టుకొని విచారించగా అత్యాచారం చేసి హత్య చేసినానని నేరం ఒప్పుకున్నాడని, దీంతో నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. హుస్నాబాద్ సీఐ సదన్ కుమార్,తదుపరి పరిశోధన లో టెక్నికల్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కేసు పరిశోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అప్పటినుండి నేటి వరకు వరకు సిద్దిపేట మొదటిఅడిషనల్ డిస్టిక్, సెషన్స్ కోర్టులో కేసు విచారణ జరిగింది. ఈరోజు మొదటి అడిషనల్ డిస్టిక్, సెషన్స్ జడ్జి వై. జయప్రసాద్ ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన నందున పై నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, మరియు 1,50,000/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు హుస్నాబాద్ ఏసీపి సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టులో సాక్ష్యం ఎలా చెప్పాలో సాక్షులను మోటివేట్ చేశారని వివరించారు. ఈ కేసులో నేరస్థునికి జైలు శిక్ష పడడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యస్. ఆత్మ రాములు, తన వాదనలు వినిపించారు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, కోర్టు కానిస్టేబుల్, శివ ప్రసాద్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, కీలక పాత్ర వహించారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కేసు ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో వీరికి నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 11)

తాండూర్ నియోజకవర్గం యాలాల్ మండలం గంగసాగర్, అన్నాసాగర్ గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు యాదయ్య,బాబయ్య, సుకుమార్, నర్సింలు, సుధాకర్,రాజు,దేవదాసు, శ్రీనివాస్,యాదయ్య, అనంతయ్య బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ, మండల స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల నాయకులు నర్సింలు, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, చంద్రప్ప,శ్రీనివాస్,మల్లేశం, శ్రీనివాస్,వెంకటయ్య ఉన్నారు..

# రైల్వే వంతెనకి ఇరువైపులా బిటి రోడ్డు ఏర్పాటు చేయాలి

- మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.10) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో రైల్వే వంతెన నిర్మాణంలో భాగంగా వంతెనకి ఇరువైపులా బిటి రోడ్డు వేయుటకు హెచ్ఆర్డిసి మరియు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ తొలగించాలని అధికారులతో చర్చించిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా ముల్లి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ రైల్వే వంతెన నిర్మాణంలో భాగంగా వంతెనకి ఇరువైపులా వాహన దారుల రాకపోకలకి బిటి రోడ్డు ఏర్పాటు చేయుటకు దారి విద్యుత్ అధికారులతో చర్చించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ పోల్స్ తొలగించి హెచ్ఆర్డిసి వారికి తెలుపగ వారు రానున్న ఒక వారం రోజులోగా వంతెనకి ఇరువైపులా రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి,విద్యుత్ అధికారులు, హెచ్ఆర్డిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 11



కూకట్పల్లి ఎల్లమ్మబండ పరిధిలో తెలంగాణ సాయుధ పోరాటంతో తనదైన శైలిలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ కాలంలోనే హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది ఐలమ్మ అని గుర్తుచేశారు. నాడు ఐలమ్మ ప్రదర్శించిన స్ఫూర్తి, తెలంగాణ సాధనలోనూ, అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉందని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, లింగం, సత్తయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన టీఆర్ఆర్ఎస్ నాయకులు

- ఐలమ్మ విగ్రహాలు జాతి ఐక్యతకు చిహ్నాలు
- చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.10)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి సౌత్ జోన్ కన్వినర్ గొలనుకొండ భాస్కర్ అధ్వర్యంలో బుధవారం రోజున చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి సౌత్ జోన్ కన్వినర్ గొలనుకొండ భాస్కర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహోన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర రజక కులస్తులకు వందనాలు,అభినందనలు తెలియజేశారు. నేడు ప్రతిఒక్కరు చైతన్యం చెంది మన హక్కులకై వివిధ రకాలుగా ఉద్యమాలు చేయడం వాటి సాధన దిశగా ముందుకు సాగడం మన ముందున్న లక్ష్యం అని అన్నారు.

# రోండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరాఫరాలో అంతరాయం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (సెప్టెంబర్ 11)

ఎల్లూర్ సిగ్మెంట్ లో భాగమైన గౌరిదేవిపల్లి పంప్ హౌస్ లో 11 కెవి సబ్ స్టేషన్ బస్ ఎల్పీ ఆవర్తన నిర్వాహన మరియు హాట్ లైన్ మరమ్మత్తులు మరియూ పంప్ హౌస్ లా మెయింటెనెన్స్ కారణంగా రాగల రెండు రోజుల పాటు తాండూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో మిషన్ భగీరథ నీటి సరాఫరాలో అంతరాయం ఏర్పడుతుందని,కావున ప్రజలు త్రాగు నీరును పొదుపుగా వాడుకొని సహకరించగలరని మిషన్ భగీరథ గ్రిడ్ సబ్ డివిజన్ తాండూరు అధికారులు పత్రికా ప్రకటనలో తెల్పడం జరిగింది.

మిషన్ భగీరథ

ఇంటింటికి తాగునీరు, ఇల్లాలి కష్టాలు తీరు

## యూరియా సరఫరా (పంపిణీ) పై సమీక్షా సమావేశం నిర్వహించిన :

● జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె. అనిల్ కుమార్, వ్యవసాయ, సహకార, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్లతో ఇప్పటివరకు జరిగిన, రేపటి నుండి జరగబోయే యూరియా సరఫరా (పంపిణీ) పై తీసుకుంటున్న చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 25, వేల 800 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామని, రేపు, రానున్న రోజుల్లో వచ్చే యూరియా సమాచారం క్షేత్రస్థాయిలో ముందస్తుగా రైతులకు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి కేంద్రంలో రైతులకు కావాల్సిన త్రాగునీరు, టెంట్లు సౌకర్యాలు కల్పించాలని, అదనపు యూరియా కొనుగోలు కేంద్రాల కోసం సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదనలు సమర్పించాలని, పూర్తిస్థాయిలో సిబ్బంది ఉదయమే కేంద్రాలకు వెళ్లి వచ్చిన యూరియాను వేగంగా పారదర్శకంగా ఆన్లైన్, మిషన్ ద్వారా నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందిలు కలిగిస్తే సంబంధిత వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, జిల్లాలో ఇప్పటివరకు స్వచ్ఛభారత్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఏవో విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 11**
కూకట్పల్లి కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా వసంత నగర్, 5వ ఫేస్, 6వ ఫేస్ నందు పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం వార్డ్ ఆఫీస్ మరమ్మతులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో కెసిఆర్ సారధ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని దాదాపు 80 శాతం పనులు పూర్తి చేసుకోగలిగామని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మహిళనాయకులు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు...

## సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ దౌల్తాబాద్ జడ్పిహెచ్ ఎస్ స్కూల్ టాయిలెట్ కు బాతులకు లేని నల్ల కలక్షన్ లు



**సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10. సంగారెడ్డి జిల్లా. క్రైమ్ రిపోర్టర్ ఖాజా పాషా**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ దౌల్తాబాద్ జడ్పిహెచ్ స్కూల్ టాయిలెట్ కు బాతులకు నల్ల కలక్షన్ ఏమీ లేవు ఇబ్బంది పడుతున్న పిల్లలు అధికారులకు ఇంత చెప్పినా పట్టించుకోవడంలేదని పిల్లలు వాపోతున్నారు తల్లిదండ్రులు వచ్చి చెప్పిన పనులు జరుగుతున్నాయని చెప్పి పంపిస్తున్నారు బాత్రూంలో నల్లాలు లేక బయట నుంచి నీళ్లు మోసుకొని పోయే పరిస్థితి నెలకొంది ఎన్నిసార్లు స్కూల్స్ ఇబ్బందికి చెప్పిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు స్కూల్ యజమాన్యం.అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యాటనా






**జనసముద్రం న్యూస్ ( సెప్టెంబర్ 10 ) చేవెళ్ల నియోజకవర్గం**
మన ప్రియతమ నాయకులు, చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు అన్ని గ్రామాలలో పర్యటించనునారు సిసి రోడ్లు స్ట్రీట్లైట్ లు శంకుస్థాపన అలాగే రిటైర్డ్ ఉపాధ్యాయులని సన్మానిస్తారు. చేవెళ్ల నియోజకవర్గం లో అని గ్రామాల డెవలప్మెంట్స్ కొరకు చాలా కృషి చేయనున్నారు

## నిర్దేశించిన సమయంలో నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయండి: కార్పొరేటర్ శ్రావణ్



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**
మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, బుధవారం జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి దాదాపు 20 లక్షల రూపాయల వ్యయం తో జరగనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీ, బస్తి లలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామన్నారు,పనులలో నాణ్యత పాటించాలని అధికారులను కోరారు. అనంతరం బలరాంనగర్ వేసిన నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ను పరిశీలించారు. కార్యక్రమం డిఈ మహేష్ , రమేష్ , మదన్, సాయిబాబా, రమేష్ , సాయి సుమంత్, వర్ష, నాగరాజ్, వెంకటేష్ , బాలమణి తో పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కు ఘన నివాళి



**జనసముద్రం కోహెడ సెప్టెంబర్ 10 :(కోహెడ ప్రసాదరావు)**
భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన దొరల గడీలను కుల గోట్టిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని,తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బస్వరాజు శంకర్ అన్నారు . సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో బుధవారం ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా గ్రామం లోని చాకలి ఐలమ్మ. విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కీర్తించారు. అత్యంత ధైర్యసహాసాలతో చాకలి ఐలమ్మ చేసిన పోరాటం బడుగు బలహీన వర్గాల్లో ధైర్యాన్ని నింపిందని కొనియాడారు. అప్పట్లో ఆమె చేసిన పోరాటం ఫలితంగా పలుచోట్ల వెట్టి చాకిరీ విముక్తి లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలోకోతి భాస్కర్,కోతి రాజయ్య,జలిగాంయాదగిరి,బస్వరాజు రామచంద్రం,గుడిపెల్లి రాజు,అంజయ్య రాజమల్లు,కోతి అనిల్,ఇట్టిరెడ్డి మహేంద్ర రెడ్డి,కారెడ్ల వెంకటరెడ్డి మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గని శ్రీనివాసులు నాయుడు అనే నేను....



వింజమూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో బుధవారం నాడు సొసైటీ డైరెక్టర్ గా యువనేత గని శ్రీనివాసులు నాయుడు బాధ్యతలు చేపట్టారు.ఈ నేపథ్యంలో సొసైటీ ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ హాజరు కాగా సొసైటీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మేకల రమణయ్య సమక్షంలో గని శ్రీనివాసులు నాయుడు డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ క్రమంలో ముందుగా స్థానిక గ్రామ పంచాయితీ వాటర్ ట్యాంక్ బస్టాండ్ వద్ద నుండి గని శ్రీనివాసులు తన బంధువులు, సహచర బృందంతో పెద్దల ఆశీస్సులు తీసుకుని బాణాసంచాలు పేలుస్తూ ర్యాలీగా తరలి శ్రీ గాయత్రీదేవి,శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి సొసైటీ కార్యాలయానికి చేరుకున్నారు.గని శ్రీనివాసులు నాయుడును ప్రమాణ స్వీకారం అనంతరం పలువురు నేతలు,మిత్రులు,అభిమానులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తమపై ఎంతో నమ్మకంతో కట్టబెట్టిన ఈ గురుతర బాధ్యతను సమర్ధవంతంగా నెరవేరుస్తూ తమ పదవులకు మరింతగా వన్నె తెస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా సొసైటీ అభివృద్ధితో పాటు రైతుల శ్రేయస్సు,సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. డైరెక్టర్ గని శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తనకు సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు రుణపడి ఉంటానన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు పాలకవర్గం ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తో పాటు టీడీపీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి,బీజేపీ మండల కన్వీనర్ దేగా మధు యాదవ్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్,టీడీపీ మాజీ మండల కన్వీనర్ యన్నం రామచంద్రారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సుజన,మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య,డాక్టర్ కె మాశిలామణి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నూతలపాటి జయలక్ష్మి, మంచాల శ్రీనివాసులు నాయుడు, సొసైటీ మాజీ డైరెక్టర్ దాట్ల రమేష్ రెడ్డి,నేతలు గణపం సుదర్శన్ రెడ్డి,గువ్వల కృష్ణారెడ్డి,జూపల్లి రాజారావు,వనిపెంట వెంకట సుబ్బారెడ్డి,చేబ్రోలు వసంతరావు, అరికొండ శ్రీనివాసులు,గంగపట్ల వెంగయ్య,జూపల్లి ఉమ,షేక్ షరీఫ్,ఏగినేని శ్రీనివాసులు నాయుడు,పాములపాటి మాల్యాద్రి, బలుమూరు సుబ్బారావు, మునగంటి తిరుపతాచారి, వేమూరి దొరస్వామి నాయుడు, చెరుకూరి వెంకటేశ్వర్లు,గని పరమేశ్వరరావు, పల్లాపు అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు



**జన సముద్రం న్యూస్ 10 సెప్టెంబర్ బిజినపల్లి**
బిజినపల్లి మండలంలో అంబేద్కర్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది,ప్రజలపై జరుగుతున్న అరాచకాలకు భయపడకుండా భూ పోరాటాన్ని సాగించింది, ప్రత్యర్థులు ఎన్ని దాడులు చేసిన ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన తను పోరాటాన్ని మాత్రం ఐలమ్మ ఆపలేదు,అలా ఐలమ్మ భూ పోరాటానికి నాంది పలికి చివరకు లక్షల ఎకరాల పంపకానికికారణమైంది ఎం దరిలోను స్ఫూర్తి నింపిన ఐలమ్మ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డి సాకలి శ్రీను మంగలి కృష్ణయ్య రాజేందర్ గౌడ్ దుస శివ తుమ్మల అలోజి కావలి అంజి తుమ్మల శేఖర్ శ్రీకాంత్ కుమ్మరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం మూర్తీభవించిన మహోన్నతులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్

● యువ వ్యాపారవేత్త పోలు.హరికృష్ణారెడ్డి కితాబు...



ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అణువణువునా మానవత్వం మూర్తీభవించిన మహోన్నతులు అని వింజమూరు మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన యువ వ్యాపారవేత్త, నెల్లూరు నగరంలోని పప్పులవీధిలో ఉంటున్న శ్రీ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ అధినేత పోలు హరికృష్ణారెడ్డి కితాబునిచ్చారు.ఈ సందర్భంగా హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ అప్పసముద్రం బాణాసంచా పేలుడు ఘటనలో బాధిత చిన్నారులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చూపిన చొరవ అనిర్వచనీయం అని అన్నారు.అభాగ్యుల పాలిట ఆపద్బాంధవునిగా నిలిచిన గొప్ప మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని ప్రశంసల జల్లు కురిపించారు.అప్పసముద్రం గ్రామంలో వినాయక చతుర్థి పండుగ తరుణంలో జరిగిన ఈ ఘటన అత్యంత బాధాకరం అన్నారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఏదో బాధితుల దగ్గరకు వెళ్ళాం,పరామర్శించాం అనే ధోరణిలో కాకుండా చిన్నారుల పట్ల అశేషమైన ఆప్యాయత అనురాగాలు చూపడం జిల్లాలోనే సంచలనం అని పేర్కొన్నారు. బాణసంచా పేలి 9 మంది చిన్నారులు గాయాలు పాలైన విషయం తెలిసిన వెంటనే తన పనులను పక్కనపెట్టి ఎమ్మెల్యే స్వయంగా క్షతగాత్రులు వైద్య చికిత్సలు పొందుతున్న ఆసుపత్రులకు హుటాహుటిన వెళ్లి బాధితులకు ఓదార్పు,ధైర్యం ఇవ్వడం ప్రస్తుత రాజకీయాలలో అరుదైన అంశం అని స్పష్టం చేశారు.అంతేగాక ఆయన నేతృత్వంలో నడుస్తున్న శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు చిన్నారుల కుటుంబాలకు మాకు ఒక పెద్దదిక్కు ఉన్నారనే భరోసా కల్పించడం అభినందనీయం అన్నారు.అదే విధంగా ఎలాగైనా సరే తన నియోజకవర్గం ప్రజలకు ఆసరాగా అండగా ఉండాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రమాద ఘటన విషయమును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం పట్ల ఎమ్మెల్యే తెగువ,ప్రజల పట్ల అయనకున్న శ్రద్ధ అర్థమవుతున్నదన్నారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కోరిన వెంటనే సీఎం చంద్రబాబు బాణాసంచా పేలుడు ఘటనలో గాయాలు తగిలిన 9మంది చిన్నారులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల వంతున రూ.18 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయడం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న అపారమైన నమ్మకం తేటతెల్లం అవుతుందన్నారు. చిన్నారులను ఆదుకునే విషయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేసిన ఈ మహా కార్యమును ప్రతి ఒక్కరూ అభినందించాల్సిందే అని హరికృష్ణారెడ్డి తన అభిప్రాయమును వెల్లడించారు. నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి,ప్రజల సంక్షేమం గురించి పరితపించే ఇలాంటి మంచి మనసున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి మెట్ట ప్రాంతానికి ప్రజా ప్రతినిధిగా దొరకడం ఉదయగిరి ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు.ప్రజల కోసం పాటుపడే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అడుగుల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు బాసటగా నిలిచేందుకు తనలాంటి ఎంతోమంది ఔత్సాహికులు సిద్ధం అవుతున్నట్లు పోలు హరికృష్ణారెడ్డి తెలియజేశారు.

## సారాయి తయారీకి బెల్లం మరియు పటిక రవాణా చేస్తున్న ఆటో పట్టివేత



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**
మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గార్ల మండలం ముల్కనూరు గ్రామ శివారులో నాటు సారాయి తయారీకి బెల్లం మరియు పటిక రవాణా చేస్తున్నటువంటి చిన్న కిష్టపురం గ్రామానికి చెందిన భూక్య కుమార్ ను అదుపులోకి తీసుకొని ఒక ఆటో మరియు 600 కిలోల బెల్లం 50 కేజీల పటిక మరియు ఐదు లీటర్ల నాటు సారాయి సీజ్ చేసి భూక్య కుమార్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి దాడులలో ఎక్సైజ్ సీఐ జి . చిరంజీవి, ఎస్సై అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, రవి,రాజు వెంకటనర్సయ్య,భవాని పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దగ్ధం ఇజ్రాయిల్ ఆర్థికమంత్రి బెజలెల్ స్మోట్రిచ్ భారత్ పర్యటనను నిరసించండి

## ..సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

మహబూబాబాద్ పట్టణ పరిధిలో అంబేద్కర్ సెంటర్లో భారత ప్రభుత్వంతో ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేయడానికి ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ గత మూడు రోజులుగా భారత దేశంలో చేస్తున్న పర్యటనను తీవ్రంగాఖండించాలనిసీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.స్మోట్రిచ్ భారత్ పర్యటనను నిరసిస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్ లో ఇజ్రాయెల్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఐలయ్యమాట్లాడుతూపచ్చి మితవాద జాత్యాహంకార పార్టీకి చెందిన స్మోట్రిచ్, పాలస్తీనా ప్రజలను బలవంతంగా నిరాశ్రయులను చేయడం ద్వారా గాజాస్ట్రిప్‌ను ఆక్రమించాలను కుంటున్న నెతన్యాహూ ప్రభుత్వంలో ప్రముఖ న్యాయవాదని, ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌ను ఇజ్రాయిల్‌లో విలీనం చేయాలనే ప్రతిపాదనకు ఆయనే ప్రధానకర్త అని అన్నారు.



పాలస్తీనియన్లజాతినిహననంచేస్తున్నసామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ పలు దేశాలు స్మోట్రిచ్ పర్యటనపై నిషేధం విధించినా భరత దేశం ఆయనను ఆహ్వానించి గౌరవ మర్యాదలతో చర్చలు జరపటం రక్త పిపాసి ఇజ్రాయిల్ కు వత్తాసు పలకటమే నన్నారు . గాజా ప్రజలు ప్రతి రోజూ ఊచకోతకు గురవుతున్న సమయంలో మోడీ ప్రభుత్వం స్మోట్రిచ్‌కు ఆతిథ్యమివ్వడం, ఇజ్రాయిల్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం సిగ్గు చేటన్నారు.
ఈ ఒప్పందంతో మోడీ ప్రభుత్వం నెతన్యాహూ ప్రభుత్వంతో కుదుర్చుకున్న లోతైన, దృఢమైన సంబంధాలనువెంటనేవిడనాడాలని అన్నారు.
గాజాలో కొనసాగుతున్న మారణహోమాన్ని ఆపాలన్నారు. పాలస్తీనా పసి బిడ్డల ఉసురు తీస్తున్న ఇజ్రాయిల్ పసిపిల్లలను కూడా వదలమని చేస్తున్న అమానవీయప్రకటనలనుమనదేశంఖండించకపోవటం సిగ్గు చేటన్నారు. ఇజ్రాయిల్ వెంటనే కాల్పుల విరమణకు అంగీకరించి, పాలస్తీనా సమస్యకు న్యాయమైన మరియు శాంతియుత పరిష్కాం దిశగా కృషి చేసే వరకు భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ ప్రభుత్వంతో అన్ని సైనిక, భద్రతా మరియు ఆర్థిక సహకారాన్ని రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్రనాయకులు బండారి ఐలయ్య,జిల్లా నాయకులు గుగులోత్ సక్రు,చింతా వెంకన్న,బట్టు చైతన్య, బోనగిరి మధు,ప్రజా సంఘాల నాయకులు ఏపూరి వీరభద్రం, గౌని భద్రయ్య,తెలబోయిన క్రిష్ణ,ఇరుగు అనిల్,రామచంద్రపుమురళీ,మెంగుభగవాన్,యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## రజక సంఘం ఆధ్వర్యంలో మాచర్ల వెంకన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామపంచాయతీ
వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు ని ఆహ్వానించడం జరిగింది
చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా
విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించిన కొత్త వినయ్ బాబు అనంతరం చిట్యాల చాకలి ఐలమ్మ గురించి మాట్లాడుతూ మన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని మరియు ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మన కొత్తపేట- గంధంపల్లి గ్రామపంచాయతీ నందు ఈసారి బీసీలు కచ్చితంగా ఉపసర్పంచి గా గాని లేదా ఎంపీటీసీ గా గాని ఒక ప్రజా ప్రతినిధి ఉండాలని కోరారు. అదేవిధంగా కుల పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం చాకలి ఐలమ్మ జయంతి మరియు వర్ధంతి
ఉత్సవాలు జరుపుకుంటున్నందుకు రజక సంఘ సభ్యులకు కుల పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు అని వినయ్ బాబు తెలియజేశారు
చాకలి ఐలమ్మ ఆశయా సాధన యువతలో స్ఫూర్తిని నింపాలని కోరారు ఆయన అన్నారు.
ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి రజక సంఘం కుల పెద్దలు మరియు రజక సంఘం సభ్యులు మాచర్ల సైదులు మాట్లాడుతూ చిట్యాల చాకలి ఐలమ్మ యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా చాకలి ఐలమ్మ జయంతి సందర్భాన్ని ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యంగా యువకులను ముందుంచి వారికీ ఐలమ్మ యొక్క ఆశయ సాధనను తెలియజేయాలని మనం పెట్టుకున్న ఈ చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రతి ఏటా జయంతి మరియు వర్ధంతి ఉత్సవాలుతో పాట్టు ఇతర కార్యక్రమాలను జరుపుకోవాలని విధంగా మన యువతలో స్ఫూర్తిని నింపాలని అన్నారు.
తెలంగాణ సాయుధ పోరాటరాలు మరియు తెలంగాణ వీరనారి , తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ నీ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.
ఈ యొక్క కార్యక్రమంలో కొత్తపేట-గంధంపల్లి రజక సంఘ అధ్యక్షలు కందగట్ల రాములు, ఉపాధ్యక్షులు మాచర్ల చుక్కయ్య,కందగట్లవీరస్వామి, పొల్లూరి శివలింగం, పసుపులేటి భీమారావు, కందగట్ల ఆదినారాయణ, రేపల్లె విజయ్, కైలాసపాట్ల ముసలయ్య , దేవరకొండ కృష్ణ,మాచర్ల వెంకన్న టేలర్,తదితరులు పాల్గొన్నారు

# దొరల పాలనకు చరమగీతం పాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్ 10

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి పూర్తి నిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ గారి 40 వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు.తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైట్కర్యశాలి చాకలి ఐలమ్మ అని బీసీ ఆజాద్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ పేర్కొన్నారు.
బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె వీరత్వాన్ని ఆయన మననం చేసుకున్నారు.
అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ప్రథమరాలు అని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు
జమ్మికుంట లోని ఇందిరా నగర్ వద్ద ఉన్న చాకలి



ఐలమ్మ విగ్రహానికి 40 వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్ణాపురం గ్రామంలో జన్మించినటువంటి చాకలి ఐలమ్మ బాల్యవివాహం చేసుకున్నారు దేశ్ముక్, రజాకారుల అరాచకాలపై ఎదురు తిరిగి పోరాడారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరి విముక్తి



కోసం వీరోచితంగా పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత అని ఆమె నడిచినటువంటి బాటలోనే ఆమె ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, సలీం, అశోక్, వెంకటేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయాలు కొనసాగిస్తాం

- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి, పూలతో ఘన నివాళి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

మహబూబాబాద్పట్టణ పరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను సిపిఐ వీరభవన్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పూలదండ వేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ నాటి సాయుధ పోరాటంలో ప్రత్యేకమైన పాత్ర చిట్యాల ఐలమ్మది అన్నారు నాడు దొరలను ఎదిరించి పోరాడిన మహిళ యోధురాలు చిట్యాల ఐలమ్మ అన్నారు చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరాలకు ఆదర్శం అన్నారు నేటి మహిళలు చిట్యాల ఐలమ్మ ను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు సాగాలి అన్నారు ప్రజా వ్యతిరేక కేంద్ర బిజెపి ప్రభుత్వంపై పోరాడాలి అన్నారు




ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ మామిండ్ల సాంబలక్ష్మి ఎర్రోజు పద్మ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ నక్క నాగార్జున తండా శ్రీనాథ్ కూరాకుల పాల్ మాలి భద్రమ్మ చిట్టి పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన జిల్లా యాదవ సంఘం



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.

తెలుగుదేశం పార్టీలో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు స్వీకరించాలని యాదవ సంఘం సెక్రటరీ కురాకులవీరవెంకట సత్యనారాయణ బుజ్జి అన్నారు. బుధవారం నాడు విజయవాడలోని పున్నమి ఘాట్ లో ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా యాదవ సంఘం నాయకులు కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దుశ్శాలువా కప్పి సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని మరియు ప్రసాదాన్ని అందించి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు కూరాకుల బుజ్జి, కాట్రి బాలకృష్ణ, మాగంటి మురళీకృష్ణ తదితరులున్నారు.

# ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



జగిత్యాల సెప్టెంబర్ 10 జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ విద్యార్థి దత్తత కార్యక్రమం 2025 డాక్టర్ గొల్లపల్లి గణేష్ స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) సారధ్యంలో జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ లోని 30 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రకళ, పిఆర్టి యుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష లు బోయిని పెల్లి ఆనంద్ రావు,ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్,శ్రీనివాస్,విద్యా దేవి,సురేందర్,మల్లికార్జున్, సంజీవరెడ్డి,సావిత్రి,రజిని సునీత,రాజేష్,మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 2.50లక్షల రూపాయల ఎల్వోసీ అందజేసిన

## జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

జగిత్యాల సెప్టెంబర్ 10 జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

జగిత్యాల పట్టణం చింతకుంట వాడకు చెందిన నక్క సుజాత కంటి సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేసుకునే స్తోమత లేకపోవడంతో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ బాలే శంకర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి సుజాత విషయాన్ని తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం 2.50 లక్షల రూపాయల ఎల్వోసీ నీ సుజాత కుటుంబ సభ్యులకు అందజేశారు.యల్ఓసి



మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపిన సుజాత కుటుంబ సభ్యులు.

# డెంటల్ డాక్టర్ ను నియమించాలనీ

## బి ఎస్ పి రాష్ట్ర నాయకులు దార్ల శివరాజ్ అన్నారు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ డెంటల్ డాక్టర్ ను నియమించాలనీ బి ఎస్ పి అసెంబ్లీ యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ , ఆర్ ఎం ఓ గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ రోజు సుమారు రెండు వేలమంది రోగులు వచ్చే జిల్లా హాస్పిటల్ లో డెంటల్ డాక్టర్ లేకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు. ఇక్కడ ఉన్నటువంటి ముగ్గురు డాక్టర్లను వివిధ మండలాలకు కేటాయించగా జిల్లా హాస్పిటల్లో సీనియర్ డెంటల్ డాక్టర్
లేకపోవడంతో వచ్చిన దంత సంబంధిత వ్యాధులున్న రోగులకు ఇబ్బంది తలెత్తుతుందని ముఖ్యంగ కళ్యాణ లక్ష్మీ పథకానికి అర్హులై , మేజర్లయిన లబ్ధి దారులకు పుట్టిన తేదీ సర్టిఫికెట్లో, ఆధార్ కార్డు లో, మరియు ఎస్ ఎస్ సి మెమో లో వయస్సు తేదీలు తప్పులు ఉంటే అప్పుడు డెంటల్ డాక్టర్ వారి దంతాలను ఎక్స్రే తీసి వారి మేజర్ అని తేల్చి సర్టిఫికెట్ ఇచ్చి లబ్ధిదారులకు న్యాయం చేసే అవకాశం ఉంది అని అన్నారు.
కానీ అసలు డెంటల్ డాక్టర్ లేకపోవడంతో లబ్ధిదారులు, దంతసమస్యలురోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. తక్షణమే సీనియర్ డెంటల్ డాక్టర్ ను నియమించాలనీ ఈ విషయం గురించి,, డి సి హెచ్ ఎస్ కలెక్టర్ గార్ల దృష్టి కి తీసుకెళ్తామని , సమస్య పరిష్కారం కానీ యెడల బి.ఎస్.పి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో బిఎస్ పి మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు గుగులోత్ నరేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క నిఘా నేత్రం.సీసీ. కెమెరా వందమంది పోలీసులతో సమానం.

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10. నల్గొండ జిల్లా. పీఏ పల్లి

పిఎ పల్లి మండల కేంద్రంలో గ్రామ నాయకుల సహకారంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అదనపు ఎస్పీ మౌనిక. ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఒక్క నిఘా నేత్రం (సీసీ కెమెరా) వందమంది పోలీసులతో సమానమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యాలయాలు, వీధులలో కాకుండా ప్రతి ఇంట్లోనూ వ్యక్తిగతంగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకొని నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు.సీసీ కెమెరా ఏర్పాటుకు సహకరించిన పిఎ పల్లి మండల సీనియర్ నాయకులు, సూర్య హాస్పిటల్ ఎండీ పాల్వాయి వెంకట్ రెడ్డి దేవరకొండ అదనపు ఎస్పీ మౌనిక కలిసి శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో దేవరకొండ అదనపు ఎస్పీ మౌనిక, ప్రజా సంఘాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ.నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 10



బుధవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కేశవపట్నం మండలంలోనికొత్తగట్టు,కేశవపట్నం, తాడికల్,కరీంపేట, వంకాయ గూడెం, ఎరడపల్లి మోలంగూర్ గ్రామాలలోని 5 ఉన్నత పాఠశాలలు, 1 ప్రాథమికోన్నత పాఠశాల, 6 ప్రైమరీ పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి 33 మంది మధ్యాహ్న భోజన కార్మికుల మరియు స్కావెంజర్స్ కు చీరలను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా అందించారు. చీరలను ట్రస్టు నిర్వాహకులు స్వయంగా పాఠశాలకు వెళ్లి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అతి పెద కుటుంబాలకు చెందినవారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై మమకారం తో వర్షం,ఎండ, తేడా లేకుండా సూచి, శుభ్రతతో రుచికరమైనటువంటి ఆహారము వండి విద్యార్థులకు పెడుతున్నారని వంట కార్మికులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి సుభాష్, కే నీరజ, ఎం రామస్వామి, ఎస్ వైష్ణవి, జే సుధారాణి, డి శ్రీధర,మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ దివిటీ చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి.

## రజక సంఘం అధ్యక్షులు తంగెళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో.



**జనసముద్రం న్యూస్ 10 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది రజక సంఘం అధ్యక్షులు తంగేళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణ రైతాంగ పోరాటంలో భూ సమస్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ ఈ సందర్భంగా ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ రజక సంఘం నాయకులు వివిధ పార్టీ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరనారి ఐలమ్మకు జోహార్లు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి చిట్యాల ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తి కి నిదర్శనమని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పు కనిక ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండేతిందని గుర్తు చేశారు చాకలి ఐలమ్మ పోరాటాలను త్యాగాలను భావితరాలకు అందించాలని ఉద్దేశముతో రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు తంగెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తంగేళ్ల అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి తంగేళ్ల రాములు, తంగేళ్ల జంపయ్య, మాజీ సర్పంచ్ గూటం జోగిరెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి,తంగేళ్ల శ్రీకాంత్, తంగేళ్ల సురేష్, తంగేళ్ల ఐలయ్య, తంగేళ్ల రాజలింగు, తంగేళ్ల స్వామి, తంగేళ్ల రంజిత్, కోడూరి శ్రీనివాస్, కోడూరి గణేష్, పెద్ది శ్రీపాల్ రెడ్డి, రావుల ప్రదీప్ గౌడ్, తౌటం తిరుపతి, కెక్కెర్ల రాజు, గూటం సమ్మిరెడ్డి, గూటం రమణారెడ్డి,కుక్కల రాజు, ఆరెపల్లి రాజయ్య, ఆరెపల్లి చంద్రమౌళి, కోనేటి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీ చేస్తున్న వ్యక్తి అరెస్ట్- నిమ్మనపల్లి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి (నిమ్మనపల్లి), సెప్టెంబర్ 10:**

నిమ్మనపల్లె మండలం ముస్తూర్ గ్రామ పరిధిలో నాటు సారా తయారీ, విక్రయం చేస్తూ ఉన్న మోర చిన్న అప్పోడు (60) ను బుధవారం పట్టుకొని, అతని వద్ద నుండి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని, ముద్దాయిని నిమ్మనపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

# రామసముద్రం మండలం మినికి గ్రామంలో యూరియా నిల్వలు మరియు యూరియా పంపిణీని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి (రామసముద్రం), సెప్టెంబర్ 10:-**

బుధవారం ఉదయం రామసముద్రం మండలం మినికి గ్రామంలో యూరియా నిల్వలు మరియు రైతులకు యూరియా పంపిణీ ని మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండించే ప్రతి ఎకరాకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారికి ఇతర సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ ప్రోగ్రాం కు తలపుల మండలం పెద్దన్నవారిపల్లి పంచాయతీ నుండి అనంతపురం కి తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పూల విజయ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది






**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం (జనసముద్రం) న్యూస్ సెప్టెంబర్ 10**

పెద్దన్నవారిపల్లి పంచాయతీలో భారీగా కూటమి నాయకులు పు లవాండ్లపల్లి ఎర్రిపల్లి దేవల నాయక్ తండా గాలివాండ్లపల్లి పెద్దన్నవారిపల్లి టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది కొవ్వూరి రాజారెడ్డి కొత్తచెరువు చైర్మన్ కొవ్వూరి కొండారెడ్డి టిడిపి యువ నాయకులు పాల్గొనడం జరిగింది

# తలుపుల హంద్రీనీవా కాలువ కి చేరుకున్న కృష్ణా జలాలు





**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**

తలుపుల మేజర్ పంచాయతీ కొరుగుంటపల్లి నందు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న కదిరి రూరల్ సీఐ నాగేంద్ర తలుపుల ఎస్సై నరసింహులు మండల కన్వీనర్ ముబారక్,కో కన్వీనర్ రాజా రెడ్డి జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ భార్గవ్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ గంగరాజు బీసీ సెల్ గంగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి అజంతుల్లా బండ శీను నర్సింలు పార్థసారథి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# దీన్నే పాడు లో విష జ్వరాలు వ్యాపించకుండా బ్లీచింగ్ పౌడర్ చెల్లె కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**

రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం దీన్నేపాడు గ్రామం కస్పాలో విష జ్వరాలు వస్తున్నందువలన రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సంకారపు జయరామ్ ఆదేశాల మేరకు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగినది అలాగే గ్రామపంచాయతీ కార్యాలయం ముందర పరిసరాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నందువలన జయరామ్ సొంత నిధులతో శుభ్రం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో దిన్నెపాటి ఓబులేష్, షామీర్ భాష, రమణ, దర్బార్ భాష, సంజీవరాజు, రహీం, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది

# పిల్లల బంగారు భవిష్యత్తు కొరకై అంగన్వాడి భవనాల నిర్మాణం:జగిత్యాల శాసనసభ్యులు

**జగిత్యాల సెప్టెంబర్ 10 జనసముద్రం జిల్లా ప్రతినిధి**





రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో 12 లక్షల నీదులతో అంగన్వాడి భవన నిర్మాణానికి,వడ్డెర కాలనీ గ్రామంలో 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,సి డి పి ఓ మమత,ఎంఆర్ఓ నాగార్జున,ఎంపీఓ సుష్మ, ఏ ఈ ప్రసాద్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ ఎయంసి ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి,పాక్స్ చైర్మన్ లు ధీటి రాజిరెడ్డి,ఏనుగు మల్లారెడ్డి, నాయకులు అచ్యుత రావు,కోల శ్రీనివాస్, రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి,అనుపురం శ్రీనివాస్,మర్రిపెల్లి శ్రీనివాస్‌గౌడ్,తిరుపతి గౌడ్,ముఖీద్,మల్లయ్యా,కిషన్ రావు,రామస్వామి,మన్నెకుండ్లనర్సయ్య,నర్సయ్య, మహబూబ్,స్వామిరెడ్డి,అంజన్న,శ్రీనివాస్,రాజేశం, పోచయ్య, సాయగౌడ్,మల్లేశం,ప్రవీణ్,గోపి,రవి, నాయకులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ప్రజల్లో విశేష స్పందన





**- ప్రజా పాలన అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది.**
**- నాటి సంకల్పం నేడు నెరవేరిన తరుణం**
**- వెనుకబడిన గూడెంలలో వెలుగుపూలు పూస్తున్న దృశ్యం**
**- నాడు ప్రతిపక్షంలో ఉండి ఇచ్చిన మాటను**
**- నేడు ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిగా నెరవేరుస్తుంటే కలుగుతున్న ఈ ఆనందం వర్ణనాతీతం**
**- జనహిత మార్నింగ్ వాక్"తో మారనున్న పిఏ పల్లి ప్రజల రాత ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10 నల్గొండ జిల్లా.పీఏ పల్లి**

పిఎ పల్లిమండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.అదే విధంగా పిఎ పల్లి మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులనుస్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.**

ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్‌విత్‌పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులు తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే అన్నారు.

పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.

ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకుంటూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన జనహిత యాత్ర. అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజల వినతులను స్వీకరించి,కొన్ని సమస్యలు అక్కడి అక్కడే పరిష్కరించడం.ప్రజల ప్రేమ, సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తాం.రైతు రుణమాఫీ , రైతు భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్యనాయకులు,వివిధహోదాల్లోఉన్న నాయకులు, మాజీజడ్పీటీసీలు,మాజీఎంపీపీలు,మాజీసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్‌నాయకులు, ఎన్ ఎస్ యు ఐ. నాయకులు, గ్రామప్రజలు, అన్నివిభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా చేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం!!

**- రైతులకు తక్షణమే యూరియా అందించాలి ?**
**- బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి - సులువ జనార్దన్**





**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో రైతులకు యూరియా సకాలంలో అందించాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో యూరియా కోసం ఇబ్బందిపడుతున్న రైతుల్ని ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతుల్ని వేరే ఎరువు బస్తాలు తీసుకుంటేనే ఒక యూరియా బస్తా ఇస్తామని రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారని వారు అన్నారు.దీంతో రైతులకు అదనపు భారం పడుతుందన్నారు.వారు ఆ పద్ధతి మార్చుకోవాలని రైతులకు కావలసిన యూరియా బస్తాలు ఇచ్చేసి రైతులకుఏఇబ్బంది లేకుండా చూడాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతుల్ని ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఇబ్బంది పెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులకు తగిన మోతాదులో సరిపడా ఎరువులను అందేవిధంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ షాప్ యజమానుల మీద చర్యలు తీసుకొని రైతులకు సరిపడా ఎరువులు అందించాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున రాస్తారోకో,ధర్నాలు చేస్తామని డిమాండ్ చేశారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్ ఎండి షఫీ నాయక్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## లక్కిరెడ్డిపల్లి మండలం ఇంచార్జ్ యనమల మదనమోహన్





**లిలక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**

లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బుధవారం నాడు రాయచోటి మార్కెట్ యాడ్ యందు ఉదయం 11 గంటలకి ప్రమాణ స్వీకారం చేయనున్న డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్ ప్రమాణస్వికారాన్ని పెద్ద జయప్రదం చేయవలెనని మండల ప్రజలకు లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనుమల మదన్ మోహన్ పిలుపు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రమాణస్వీకానికి రాష్ట్ర మంత్రులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చేనాయుడు, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరియు మన రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి వంటి అతిరద మహారథుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయుచున్నారని కావున లక్కిరెడ్డిపల్లి మండలం నుంచి ప్రతి ఒక్క తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీ కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు,ప్రజలు పాల్గొని అసెంబ్లీ షఫీ నాయక్ ను ఆశీర్వదించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలనని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఉదయం ఎనిమిది గంటలకి స్థానిక మూడు రోడ్లు కూడలి నుండి బాణసంచాపేలుడ్లు తో, కోలాటల నడుమ భారీ జన సమూహం గా బయలుదేరును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ్ల రామాంజనేయులు, డీలర్ అన్వర్, కావలి ఆంజనేయులు, మల్లికార్జున్ నాయుడు, వీరభద్ర నాయుడు, శంకర్, హేమంత్, గంగయ్య, సునీల్, బాబు, రామకృష్ణ సయ్యద్ మసూద్, వెంకటరమణ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కదిరి నరసింహులు భార్య మృతదేహానికి నివాళి అర్పించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**

రామాపురం మండలం చిట్లూరు గ్రామం ఏకిలి పల్లెలో కదిరి నరసింహులు భార్య అనారోగ్యంతో మృతి చెందిన వార్త తెలిసి వారి కుటుంబ సభ్యుల పరామర్శించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి నివాళి అర్పించాడు నరసింహులు కుటుంబ సభ్యులు ధైర్య పడవద్దని మీకు అండగా పార్టీ మేము ఉంటామని తెలియజేశాడు ఆయన తోపాటు చిట్లూరు గ్రామ తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు రామాపురం మండలం సింగిల్ విండో అధ్యక్షుడుగాలివీటి సురేంద్ర రెడ్డి మారిపూరి చెన్న కృష్ణారెడ్డి,దేవదర్శన్ రెడ్డి సహదేవ రెడ్డి, సదిపి రాళ్ల పెద్ద బసిరెడ్డి,భవనం వెంకట్రాం రెడ్డి,రామకృష్ణ గౌడ్,కదిరి నరసింహులు, రవి, వాసు భాస్కర్, మధు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,పాల్గొనడం జరిగింది



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

## అనంతపురం కూటమి సభలో చామర్తి తో కలిసి ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 10:**
అనంతపురంలో బుధవారం జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కూటమి సభలో టిడిపి రాజంపేట ఇన్చార్జి చెమ్మర్తి జగన్మోహన్ రాజు తో కలసి ఒంటిమిట్ట జెడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి హాజరయ్యారు వీరితోపాటు ఎంపీటీసీ పింకేసుల భాష పలువురు ఒంటిమిట్ట టిడిపి నాయకులు సభకు హాజరయ్యారు

## దనేకుల ఇంజనీరింగ్ కాలేజీలో ప్రారంభమైన క్వాంటం వ్యాలీ కార్యక్రమం

**: జనసముద్రం న్యూస్ కృష్ణా డిస్ట్రిక్ట్ బ్యూరో ఇంచార్జ్ పెనమలూరు నియోజకవర్గం కృష్ణా జిల్లా**
ఈ సందర్భంగా ప్రొఫెసర్ సి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ.
ఎంతో ముందు చూపు ఉన్నటువంటి విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త టెక్నాలజీని మన రాష్ట్రంలో ప్రోత్సహిస్తున్నారు
డ్రోన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నారు
దేశంలోనే రాజధాని అమరావతిని క్వాంటం టెక్నాలజీగా తీర్చిదిద్దాలని అహర్నిశలు కష్టపడుతున్నారు
ఈ క్వాంటం టెక్నాలజీ ఉపయోగించిన సంస్థలను అమరావతిలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాను
అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాక్తాన్ అనేటువంటి దాన్ని కూడా రాజధానిలో ఏర్పాటు చేశారు
దనేకుల ఇంజనీరింగ్ కాలేజీని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వాళ్లు సందర్శించడం జరిగింది
2023 దనేకుల కాలేజీలో డ్రోన్ కోలాబరేషన్ తో కోటి రూపాయలు పెట్టుబడి పెట్టి అనేక ప్రాజెక్టులు చేశారు
ఇక్కడ విద్యార్థులు అనేక ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేస్తున్నారు
కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల ఒక నోడల్ సెంటర్




గా దనేకులాను ఎన్నుకున్నారు
ఇంటర్నల్ హాల్మాన్ లో 60 టీములు పాల్గొనగా దనేకులావాళ్లు రెండు టీములు ఉన్నారు
ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఒకరితో మేము ఎం ఓ యు చేసుకున్నాం ఆయనతో ఇక్కడి విద్యార్థులకు ట్రైనింగ్ ఇప్పిస్తున్నాం
విద్యార్థులు క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యం ప్రదర్శించి రాజధానిలో తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు
ఇలాంటి ప్రోగ్రామ్స్ వలన విద్యార్థుల్లో సృజనాత్మకత బయటకు వస్తుంది
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో తమ కాలేజీలో ల్యాబ్ కూడా ఉంది అని తెలిపారు
ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు

## చింతలపూడి పట్టణ పాత చింతలపూడిలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవ తో కొత్త బోర్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్10**
పాతచింతలపూడిలోత్రాగునీటిసమస్యపరిష్కరించాలంటూ పలువురుఎమ్మెల్యే కి ఫిర్యాదు చేయడంతో తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిధుల లభ్యత లేకపోయినప్పటికీ ప్రత్యేక చర్యలు తీసుకొని ఒక దాత సహకారంతో శాసనసభ్యులు రోషన్ కుమార్ బోరు వేసి మోటార్ బిగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు

## దాతృత్వాన్ని చాటుకున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్యయాదవ్

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**
అన్నమయ్య జిల్లా,రాయచోటి నందు గౌ.రాష్ట్ర రవాణా,యువజన క్రీడల శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు రాయచోటి నియోజకవర్గం లో గల రెండు “అన్నా క్యాంటీన్ల” ల నిర్వహణ కు గాను 3లక్షల రూపాయలను రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి విరాళంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్న రాయచోటి నియోజక వర్గం లక్కిరెడ్డి పల్లె కు చెందిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్...
ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంక్షేమ



కార్పొరేషన్ డైరెక్టర్ ను అభినందించిన రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి... ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఏలూరు జిల్లా చింతలపూడి, మండలం, ఫాతిమా పురం సోషల్ ఫారెస్ట్ అధికారుల,ఆదేశాల మేరకు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్10**
ప్రగడవరం మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో, మొక్కలు నాటుతున్న,
గ్రామ కమిటీ అధ్యక్షులు, తాళ్లూరి చినబాబు, ఎక్స్ ఎం పి టి సి, కనమతరెడ్డి. రాజశేఖర్ రెడ్డి,
ఈకార్యక్రమంలో,ఫారెస్ట్ సెక్షన్ఆఫీసర్, హనుమంతరావు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, సంపూర్ణ,,
తెలుగుదేశం,గ్రామ కమిటీ సెక్రటరీ. తాళం.చెన్నారావు, చిలుకూరి .శ్రీనివాసరెడ్డి, కస్టర్ ఇంచార్జ్, బుద్దాల. నాగవర్ధన్, మహాలక్ష్ముడు, మారేష్, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు...

## వెల్దుర్తి మండలం లో దంచి కొట్టిన వర్షం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 10:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు, యర్రబాలెం, ఉప్పలపాడు,మండాది, రచ్చమల్లపాడు, బోదిలవీడు , కండ్లకుంట, గొట్టిపాళ్ళ,శివలింగాపురం, శిరిగిరిపాడు తదితర గ్రామాల్లో బుధవారం సాయంత్రం 6గం.ల నుండి రాత్రి అయినా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. మండాది గ్రామంలో డ్రైనేజీ కాలువలు రోడ్డు మీదుగా పొంగిపొర్లాయి. వర్షం తోపాటు విపరీతమైన గాలి కూడా వర్షానికి తోడైంది. పొలాల్లో నీరు తారు రోడ్డు మీదకు ప్రవహించడం తో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.



## మానవతా సేవ సంస్థ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న 24 మందికి అద్దాలు,మందులు, పంపిణీ

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10**
మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి బృందంచే ఉచిత వైద్య శిబిరం స్థానిక నలంద హైస్కూల్ నందు ఆగస్టు - 10 న ఏర్పాటు చేసి 220 మందికి కంటి పరీక్షలు చేసి వారిని పరీక్షించి అందులో 24 మందికి బస్సులో తిరుపతికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు చేయడం జరిగినది. అందులో భాగంగానే ఆపరేషన్ చేసిన వారందరికీ అరబిందో కంటి వైద్యులు నలంద హై స్కూల్ నందు తిరిగి మరలా పరీక్షలు నిర్వహించి తగిన మందులు, అద్దాలు ఇవ్వడంజరిగినది.కంటిటచస్రచికిత్స చేయించుకున్న 24 మంది సభ్యులు మానవతా స్వచ్ఛంద సేవా



సంస్థలు ధన్యవాదాలు తెలిపి ఆనందం వ్యక్తం చేసినారు.
ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, సెక్రటరీ వీర నాగిరెడ్డి,



జాయింట్ సెక్రెటరీ ఓబులేసు, కన్వీనర్ శివయ్య, ఈసి అవేర్నెస్ ధనుంజయ, మానవత సభ్యులు అజమతుల్లా, శ్రీనివాసులు మరియు అరవింద కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుంది

- బిజెపి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు -వెంకటలక్ష్మి

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లో బిజెపి కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరంగా ఉందని, పుట్టిన వారు గిట్టక మాలరని శాస్త్రం బోధిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వెంకటలక్ష్మి అన్నారు. ఇవాళ జీలుగుమిల్లి మండలంలో స్థానిక గ్రామ నివాసి బిజెపి నాయకులు దార వీరభద్రరావు మృతి చెందడం పార్టీకి లోటు అని అన్నారు. కామయ్యపాలెం పంచాయతీలోని పేరం మహాలక్ష్మి మృతి చెందడంతో పేరం జగదీశ్వరరావుని పరామర్శించారు. వీరి ఇరువురికి పార్టీ అండదండలు పుష్కలంగా ఉంటాయని మండల పార్టీ చేదోడు వాదోడుగా ఉంటుందని ఆమె అన్నారు. ఏ కార్యక్రమంలోనైనా బిజెపి నాయకులు



మేము ఉంటాము అని ముందుకు ఉంటారని అన్నారు.
దారా మధు.
పేరం జగదీశ్వరరావు పరామర్శించిన వారిలో
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోరగం వెంకటలక్ష్మి
బిజెపి జిల్లా మాజీ ఏలూరు జిల్లా కార్యదర్శి సభ్యులు



చాట్ రైతు ప్రసాదు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేవల్ ప్రసాద్,
బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్ జీలుగుమిల్లి సోషల్ మీడియా కన్వీనర్ బి ఎస్ రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు బాలు, ఊ డా శ్రీనివాసరావు, నెహ్రూ రెడ్డి, సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు ఉన్నారు.

## ఆంధ్రా నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్రమ ఇసుక రవాణా చేసే లారీలు సీజ్.



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్10**
ఏలూరు జిల్లా చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలు సీజ్ చేసిన పోలీసులు.
పోలీసు, రెవెన్యూ మరియు మైనింగ్ అధికారులు లారీలను చింతలపూడి తెలంగాణ సరిహద్దుల్లో చెక్ చేస్తేసుమారుగా 21 లారీ పట్టుబడినట్టు తెలుస్తుంది.
ప్రతి లారీ ఆంధ్ర తెలంగాణ సరిహద్దు గ్రామాలు పేరుమీద బిల్లు ఉంటుంది, 20 టన్నుల బిల్లుకి 40 టన్నుల ఇసుక , 30 టన్నుల బిల్లుకి 60 టన్నుల ఇసుక, రవాణా అవుతున్నట్టు గుర్తిస్తున్న అధికారులు.
తాళ్లపూడి, అన్నదేవరపేట, కొవ్వూరు ఇసుక ర్యాంపు దగ్గరలోఉన్నటువంటిలారీయజమానులుట్రాక్టర్లతో వారి ఇంటి దగ్గరకు తోలించుకొని రాత్రిపూట లారీలోకి లోడ్ చేసుకుని ఎలాంటి బిల్లులు లేకుండా వస్తున్నట్లు గుర్తిస్తున్న అధికారులు.
ఇసుక ర్యాంపు దగ్గరలో ఉన్నటువంటి లారీ యజమానులు ఉదయం ఫస్ట్ ట్రిప్ చింతలపూడి పేరు మీద బిల్లు తీసుకొని దగ్గర గ్రామాల్లో అన్లోడ్ చేసి అదే బిల్లు పేరు మీద ఇంటి దగ్గర ఉన్న ఇసుక లాట్ ని ఎత్తుకొని ఎలాంటి రుసుము చెల్లియకుండా తీసుకువచ్చిచింతలపూడిమండలంలో అమ్ముతున్నట్టు గుర్తిస్తున్న అధికారులు.
లారీలకు అమర్చిన జిపిఎస్ ద్వారా లారీలు ఎక్కడి నుంచిఎక్కడికిరవాణా చేస్తున్నారు అనేది అధికారులు గుర్తిస్తున్నట్టు తెలుస్తుంది.
కొన్ని లారీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 120 ట్రిప్పులు ఇసుక రవాణా చేసుంటే అందులో సుమారుగా 90 ట్రిప్పులు తెలంగాణ రాష్ట్రానికి రవాణా అయినట్టు అధికారులు గుర్తిస్తున్నట్టు తెలుస్తుంది.
కోటమీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా పేదలకు తక్కువ ధరలో ఇసుక అందిస్తుంటే కొంతమంది దీన్ని ఆసరాగా తీసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు.
పోలీస్ రెవెన్యూ మరియు మైనింగ్ అధికారులు పట్టుబడిన లారీలపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటారని వెల్లడిస్తున్న అధికారులు.

## ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి

- మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం.
- రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటా.
- రైతు ప్రయోజనాలే ప్రధానంగా పనిచేస్తా.
- కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు అధికారులు.

**జనసముద్రం న్యూస్ 10 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి కేంద్రంగా నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి పాలకవర్గం బుధవారం ప్రమాణస్వీకారం చేసింది. చైర్మన్ గా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సుఖినే సంతాజి, వైస్ చైర్మన్ గా భీమదేవరపల్లి మండలం ముస్తాపూర్ కు చెందిన బొక్కల స్రవంతి, డైరెక్టర్లుగా కేశవాపూర్ గ్రామానికి చెందిన అబ్బానవేన రాజయ్య, ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గొడిశాల రాజయ్య, పెంచికలపేట గ్రామానికి చెందిన దాట్ల ప్రవీణ్, సూరారం గ్రామానికి చెందిన బచ్చు బాపురావు, దామెర గ్రామానికి చెందిన మంతుర్తి రాజయ్య, ముల్కనూరు గ్రామానికి చెందిన గణబోయిన కొమురయ్య, వంగర గ్రామానికి చెందిన రామోజు మొండయ్య, కొత్తకొండ గ్రామానికి



చెందిన జోడుముంతల వెంకటస్వామి, ముల్కనూరు గ్రామానికి చెందిన షేక్ హకీమ్ పాషా, ఎర్రబెల్లి గ్రామానికి చెందిన మాలోతు జగన్, జీలుగుల గ్రామానికి చెందిన బండి సుధాకర్ తో పాటు పి ఏ సి ఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకులు, ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి లు డైరెక్టర్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు.
ఈ సందర్భంగా సంతాజి మాట్లాడుతూ రైతు ప్రయోజనాలే ప్రధానంగా పనిచేయడంతో పాటు 24 గంటలు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన




పాలకవర్గానికి పలు పార్టీల నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, హింగే శ్రీకాంత్, పాక రమేష్, అంబాల స్వామి, జీలుగుల మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వేముల పరమేష్ గౌడ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.10) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపురం గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా వేముల పరమేష్ గౌడ్ ఎన్నికైన శుభ సందర్భంగా బుధవారం రోజున ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జూపల్లి రవి ని వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఘనపురం సంఘం పరిధిలో తాటి,ఈత వనాల పెంపకం,మరియు సంఘం అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది.







## ఈనెల12న మండల పరిషత్ పాఠశాల నూతన ఆధునీకరణ ప్రారంభోత్సవం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 10:**



ఈనెల 12.9.2025 అనగా శుక్రవారం ఉదయం 11గం.ల 02ని.లకు మాచర్ల పట్టణంలోని 11వ వార్డు లోని పోలీస్ క్వార్టర్స్ లైన్ లో మండల పరిషత్ పాఠశాల నూతన ప్రారంభోత్సవం కలదు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఏ రామలింగారెడ్డి హాజరుకానున్నారు. ఆయనే ఈ సభను ప్రారంభించనున్నారు. డొక్కా సీతమ్మ వంటగది ప్రారంభకులు ఎంఈఓ అల్లి సురేష్ కాగా, తరగతి గదుల ప్రారంభకులు ఎంఈఓ డి.జ్యోతి, రెవ.డా. జూజిగిరి బాలస్వామి విచారణ గురువులు (ఆర్సిఎం చర్చి మాచర్ల), నూతన ఆధునికీకరణకు సహకరించిన దాత గాదే వేలాంగిణి విజయ కీర్తి(యుఎస్ ఏ)D/o గాదె కిరీటి రెడ్డి విజయలక్ష్మి పండిట్. సభ ప్రారంభకులు శ్రీమతి కే విజయలక్ష్మి పండిట్, ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి (ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, మాచర్ల), కూనిశెట్టి వెంకటేశ్వర్లు (మాజీ మున్సిపల్ చైర్మన్, మాచర్ల), ఖమ్మం పార్టీ రోజా యెహోషువా (ఎస్ఎంసి చైర్మన్), జి.సుబ్బారావు (లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు, మాచర్ల), మాచర్ల బాబు (20వ వార్డు టిడిపి అధ్యక్షులు), కంభంపాటి దానం బాబు (31 వ వార్డు టిడిపి అధ్యక్షులు) పాల్గొంటారు కావున కార్యక్రమంలో ఉపాధ్యాయునిఉపాధ్యాయులుస్నేహితులుశ్రేయోభిలాషులుఅందరూపాల్గొనిజయప్రదం చేయాలని కే. విజయలక్ష్మి (హెడ్మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ వారు కోరుతున్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram